# ప్రగతిపథంలో 'కల్వకుర్తి'

- తెలంగాణ ఏర్పాటుతో మారిన దశ.. దిశ
- 70వేల ఎకరాలకు ఎంజీ కేఎల్ఐ సాగునీరు
- రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు
- బీసీ గురుకుల, ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు
- వంద పడకల దవాఖాన నిర్మాణానికి భూమిపూజ
- డయాలసిస్ కేంద్రం ప్రారంభం


కల్వకుర్తిలోని ఓపెన్ జిమ్


తిమ్మరాశిపల్లి వద్ద నిండుగా పారుతున్న కేఎల్ఐ 29వ ప్యాకేజీ కాల్వ

కల్వకుర్తి, అక్టోబర్ 29: తెలంగాణ ఏర్పా టు తర్వాత కల్వకుర్తి నియోజకవర్గంలో నవశకం ఆరంభమైంది. నియోజకవర్గ రూపురేఖలు మారి పోయేలా అభివృద్ధి చెందుతున్నది. సాగు జలాలు కల్వకుర్తి నియోజకవర్గానికి వచ్చిన క్రమంలో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ పరిశ్రమల్లో ప్రగతి గణనీయంగా పెరిగింది. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు పెరగడంతో ఉపాధి అవకాశాలు చాలావరకు మెరుగయ్యాయి. ప్రజల కొనుగోలు శక్తి గణనీయంగా పెరిగింది.

### నెరవేరిన చిరకాల వాంఛ..

కల్వకుర్తివాసులు చిరకాల వాంఛ కల్వకుర్తి ఎత్తి పోతల పథకం. కల్వకుర్తి నియోజకవర్గానికి సాగు నీరు అందించే ఉద్దేశంలో దాదాపు నాలుగు దశా బ్దాల కిందట శిలఫలకం వేసిన మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం తెలంగాణ ప్రభుత్వం ఏర్పడే వరకు కాగితాల మీద రాతలుగానే మిగి లాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కల్వకుర్తి ఎతిక్తపోతల పనుల్లో వేగం పెరి గింది. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆ ర్ఎస్ ప్రభుత్వం సాగుజలాలకు పెద్దపీట వేసిన నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన పెండింగ్ పనులు పూర్తయ్యాయి. 2017 నవంబర్‌లో కృష్ణాజలాలు కల్వకుర్తి పోతల కాల్వల ద్వారా పరవళ్లు తొక్కుతూ... కల్వకుర్తి బీడు భూములను ముద్దా డాయి. గుడిపల్లి గట్టు నుంచి ప్రారంభమైన కేఎ ల్ఐ 29వ ప్యాకేజీ కాల్వ కల్వకుర్తి మండలం జంగారెడ్డిపల్లి వద్ద 160 కిలోమీటర్ల వద్ద ముగి సింది. కల్వకుర్తి మండలం ఎలికట్ట సమీపంలో కేఎల్ఐ కాల్వ ప్రారంభమై జంగారెడ్డిపల్లి వద్ద ముగుస్తుంది. ఈ కాలువ ద్వారా కల్వకుర్తి మండ లంలో దాదాపుగా 37వేల ఎకరాలకు సాగునీరు ప్రత్యక్షంగా, పరోక్షంగా అందుతున్నది.

### 29వ ప్యాకేజీకి కొనసాగింపుగా..

కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ, ఆమన గల్లు, మాడ్గుల మండలాలకు సాగునీరు ఇవ్వా లని స్థానిక ప్రజాప్రతినిధుల ఒత్తిడి మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ డీ-82 కాల్వకు పరిపాలన అనుమతులు ఇచ్చారు. దాదాపు రూ.180కోట్ల తో 58 కిలోమీటర్ల కాల్వకు నిధులు మంజూ రు కావడంతో పనులు పూర్తి కావచ్చాయి. 29వ ప్యాకేజీ, డీ-82 కాలువతో కల్వకుర్తి నియోజకవ ర్గంలో దాదాపు ప్రత్యక్షంగా, పరోక్షంగా 70వేల ఎకరాలకు సాగునీరు అందుతున్నది. కాల్వనీటి తో నియోజకవర్గంలోని చెరువులు కృష్ణా సాగుజ లాలలో కళకళలాడుతున్నాయి. ఇదే కాకుండా క ల్వకుర్తి చుట్టుపక్కల ఏడు మండలాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందుతున్నది.

### రెవెన్యూ డివిజన్ ఏర్పాటు..

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత పరిపాలనా సౌలభ్యం కోసం కల్వకుర్తిని రెవెన్యూ డివిజన్‌గా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రెండు కొత్త మండలాలను ఏర్పాటు చేసింది. జడ్చర్ల నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలంలోని 8గ్రామాలను విడదీసి ఊర్కొండ మండలంగా ఏర్పాటు చేసింది. అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూరు మండ లంలోని నాలుగు గ్రామా లు, కల్వకుర్తి నియోజ కవర్గంలోని వెల్దండ మండలంలోని 4 గ్రామా లను కలిపి చారకొండ మండలంగా మార్చింది. కల్వకుర్తి, వెల్దండ, వంగూరు, చారకొండ, ఊర్కొండ మండలాలను కలిపి కల్వకుర్తి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశారు.

### డీఎస్పీ కార్యాలయం ఏర్పాటు..

కల్వకుర్తి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసిన వెంటనే పోలీస్ డీఎస్పీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇందుకోసం వెల్దండ మండలంలో సీఐ కార్యాలయం ఏర్పాటు చేశారు. కల్వకుర్తి, వెల్దండ సీఐ కార్యాలయాలుగా, కల్వకుర్తి, వెల్దండ, చార కొండ, ఊర్కొండ, వంగూర్ మండలాలతో కూడి న డీఎస్పీ కార్యాలయం ఏర్పాటైంది.

### గురుకులాల హబ్‌గా కల్వకుర్తి..

కల్వకుర్తి ప్రాంతం ప్రస్తుతం గురుకులాలకు హబ్‌గా ఉంది. గత ఏడాది వెల్దండ మండల కేంద్రంలో ఏకలవ్య గురుకులం ఏర్పాటు కాగా, ఈ సంవత్సరం బీసీ గురుకుల పాఠశాల ఏర్పా టైంది. దీంతో బీసీ బాలికల పాఠశాల, కళాశాల, బీసీ బాలుర పాఠశాలలు ఉన్నవి. ఇదేకాకుండా ఎస్సీ, ఎస్టీ బాలికల, బాలుర గురుకుల పాఠశా ల/కళాశాలలతో కొత్తగా మైనార్టీ గురుకుల బాలి కల పాఠశాల/ కళాశాల ఏర్పాటైంది.

### మూడు జాతీయ రహదారులు

కల్వకుర్తి నియోజకవర్గంలో మూడు జాతీయ రహదారులు వెళ్తున్నాయి. హైదరాబాద్- శ్రీశైలం రహదారి(ఎన్‌హెచ్ 365) కోడాద- జడ్చర్ల రహ దారి, కొట్ర నుంచి నంద్యాల( 167కే) మూడు రహదారులు ఉన్నాయి.167కే రహదారి పనులు ఈ మధ్యనే ప్రారంభమయ్యాయి. హైదరాబాద్- శ్రీశైలం, కోదాడ, జడ్చర్ల పనులు ఇదివరకే పూర్త య్యాయి.

### అభివృద్ధిలో మున్సిపాలిటీలు..

తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక ఏర్పాటైన కల్వకుర్తి, ఆమనగల్లు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. టీయూ ఎఫ్ఐడీసీ నిధులు దాదాపు రూ.70 కోట్లతో పా ర్కులు, సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ నిర్మించారు. చాలాకాలనీల్లో ప్రాధాన్యత క్రమంలో పనులు వేగవంతంగా సాగుతున్నాయి. కల్వకుర్తి మున్సి పాలిటీకి రూ.2కోట్లతో కొత్త భవనం ఏర్పాటైంది.

### వంద పడకల దవాఖాన, డయాలసిస్ కేంద్రం

సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు కల్వకుర్తి పట్ట ణంలో వంద పడకల దవాఖాన నిర్మాణానికి 20రోజల కిందట రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. అలాగే ఆమనగల్లులో 50 పడకల దవాఖాన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కల్వకుర్తి ప్రభుత్వ కమ్యూ నిటీ దవాఖానలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారం భించారు. కడ్తాల మండల కేంద్రం లో దాదాపు రూ.1.50కోట్లతో అత్యాధునిక పోలీస్‌స్టేషన్‌ను నిర్మించారు. కల్వకుర్తి మున్సిపాలిటీలో తడి, పొడి చెత్త వేరు చేసి ఉపయుక్తమైన వస్తువులు, బయో గ్యాస్ తయారు చేసేందుకు సెగ్రిగేషన్ ట్యాంకు, వీధి వ్యాపారుల కోసం 56 షెడ్లు నిర్మించారు.

# బీడు భూములు సస్యశ్యామలం

- నాడు వర్షాధారానికే పరిమితమైన మిట్ట పొలాలు
- పుష్కలమైన నీటితో నేడు సాగులోకి..
- కాల్వలతో పొలాలకు జీవం..
- వరప్రదాయినిగా నిలిచిన ర్యాలంపాడు డ్యాం
- భూములను లెవల్ చేసుకుంటున్న రైతులు
- జలకళ ను సంతరించుకున్న కేటీదొడ్డి మండలం


గువ్వలదిన్నెలో చదును చేసిన భూమి


ఇర్కిచేడు శివారులో లెవల్ చేయించిన భూమిలో వేసిన వరినాట్లు

కేటీదొడ్డి, అక్టోబర్ 29: మండలంలోని పలు గ్రామాల్లో బీడుగా ఉన్న మిట్ట పొలాలు, సాగుకు నోచుకోని పొలాలు ఇప్పుడు పచ్చని పంటలతో కళకళలాడుతున్నాయి. ఇన్నేళ్లుగా మిట్ట పొలాల్లో సాగునీరు లేక వర్షాధారంతో పండే కందులు, ఆముదం సాగు చేసేవారు. కానీ ఇప్పుడు కొండా పురం, వెంకటాపురం, గువ్వలదిన్నె, ఇర్కిచేడు, పాతపాలెం, పాగుం ట, ఈర్లబండ, ముసల్‌దొడ్డి, నందిన్నె, మైలగడ్డ తదితర గ్రామాల్లో బీడుగా ఉన్న మిట్టపొలాలను లెవల్ చేయించి, రైతులు పంటలకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. గ్రామా ల్లో ఖరీఫ్ పంటల్లో అధికంగా కాటన్ సీడ్ పండిస్తుంటారు. కొందరు రైతులకు మిట్ట పొ లాలు మంచిగా ఉన్నా సాగునీరు లేక సౌడు పొలా ల్లోనే సీడ్ పత్తులు వేసేవారు. అలా వేయడంతో రైతులు సగంసగం పంటలతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇప్పుడు మాత్రం సాగునీరు పొలాల చుట్టూ ఉండడంతో మిట్ట పొలాలను లెవల్ చేయిస్తున్నారు. వాటిలో ఖరీఫ్‌లో సీడ్ పత్తి, యాసంగిలో వరి పండించుకునే అవకాశం ఉంటుందని, అందుకే పొలాలను లెవెల్ చేయిస్తు న్నామని రైతులు చెప్పుకొస్తున్నారు.

### ర్యాలంపాడు డ్యాం నుంచి సాగునీరు

మండలంలోని పలుగ్రామాలకు ర్యాలంపాడు డ్యాం నుంచి సాగునీరు అందుతుంది. ఈ ఏడాది వర్షాలు అస్సలు కురువకపోవడంతో రైతు డీలా పడ్డారు. కానీ కాల్వ ద్వారా సాగు నీరు వస్తుండటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఐదేండ్ల నుంచి చుట్టూ కొండాపురం, ఇర్కిచేడు, గువ్వలదిన్నె, మైలగడ్డ, వెంకటాపురం, పా గుంట, పాతపాలెం, ఈర్లబండ, నందిన్నె, ముసల్‌దొడ్డి తదితర గ్రామాల పొలాలకు సా గునీరు పుష్కలంగా అందుతున్నది. దీంతో బీ డువారిన భూములన్నీ సాగులోకి వచ్చాయి.

### ఎకరాకు రూ.5వేలు పెట్టుబడి..

ఐదేండ్లుగా పంటలకు సాగునీటితో పాటు రైతులకు పెట్టుబడి సాయంగా రైతుబంధు పథకం కింద ప్రభుత్వం ఎకరాకు రూ.5వేలు రైతులకు అందజేస్తున్నది. దీంతో రైతులకు వ్యవసా యంపై మరింత శ్రద్ధ పెరిగింది. మండలంలో సాగునీరు పుష్క లంగా ఉండటంతో ఇప్పటికే సాగు పెరిగింది. ఏటా రెండు పంటలకు పెట్టుబడి సాయం అందుతుండటంతో రైతులు ఉత్సాహంగా ఉన్నారు.

### కేసీఆర్ సార్‌కు రుణపడి ఉంటాం..



కేసీఆర్ సార్‌కి మేము రుణపడి ఉంటాం. ఏళ్లుగా మేము వ్యవసాయం చేస్తున్నాం. కానీ ఏ ముఖ్యమంత్రి కూడా రైతుల గురించి ఇంత ఆలోచించలేదు. బీడుగా ఉన్న మాఎకరా పొలాన్ని మూడేండ్లుగా సాగులోకి తెచ్చాం. పంట కోసం బీడుగా ఉన్న పొలాన్ని లెవల్ చేయించాం. ఐదేండ్లుగా మా పొలానికి సాగునీరు పుష్క లంగా అందుతుంది.

**- కే.ఈరన్న, రైతు గువ్వలదిన్నె**

### పెట్టుబడి సాయం అభినందనీయం



రైతులకు సాగునీరు పుష్కలంగా సాగునీరు అందించడమే కాకుండా రైతుబంధు పథకం కింద పంటలకు రూ.5వేలు పెట్టు బడి సాయం చేయ డం అభినందనీయం. ప్రభుత్వమే పెట్టుబడి సాయం ఇస్తుందంటే ఎక్కడా వినలేదు. రైతులను రాజును చేయ డం సీఎం కేసీఆర్ వల్లనే సాధ్యమైతుంది. సీఎం సారుకు రుణపడి ఉంటాం.

**- పరశు, రైతు వెంకటాపురం**